ప్రముఖ పత్రికా రచయిత, పత్రికా రంగ ప్రముఖ భాషాదైనిక పత్రిక 'మళయాళ మనోరమ' సంపాదకుడుగా వుండిన కీ॥ శే॥ మామెన్ మాప్పిళై జ్ఞాపకార్థం కొట్టాయంలో పురస్కరించుకొని శంకుస్థాపన చేసిన 'బిటిషు వారి పరిపాలనా కాలంలో ఉత్తర దేశములోకంటె దక్షిణ భారతంలో రాజకీయ విజ్ఞానము యొక్కువగా వ్యాపించి వుండింది. ప్రజలకు యిట్టి రాజకీయ పరిజ్ఞానమును కలిగించడంలో భాషా పత్రికలు ప్రముఖపాత్ర వహించాయి. భారతి స్వాతంత్ర్యమునకు పూర్వం ధీరులైన మహాకవులలో శ్రీ మామెన్ మాప్పిళ్ళకు పత్రికలలో మళయాళ మనోరమకు అగ్రతాంబూలం యివ్వవలసివున్నది" అని అన్నారు.

ఉపముఖ్యమంత్రి

కర్నూలు, మే 24: ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి ఉదయం కోయిలకుంట్లకు వెళ్ళారు.

దేవాలయాల పునరుద్ధరణ

చర్చలకై పండితులకు ఆహ్వానాలు

కర్నూలు, మే 26:

జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమాలను గురించి సమాలోచనలు జరిపేనిమిత్తం రెవిన్యూ మంత్రి దాయి కాళులమంత్రి కలూరి చంద్రమౌళిగారు ఈ నెల 26, 27 తేదీలలో తిరుపతిలో దేవస్థానం చేసిన సమాలోచనకై యీ క్రింది పండితులను ఆహ్వానించారు: శ్రీ మదిగొండ వెంకటరామశాస్త్రి, శ్రీ జటావల్లభుల పురుషోత్తం (విజయవాడ), శ్రీ కాళ్లూరి వ్యాసమూర్తి (విజయనగరం), శ్రీ కందాల అప్పలాచారి, (కింతలి) శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి (రాజమండ్రి), శ్రీ పుల్లా ఉమామహేశ్వరశాస్త్రి, (మంగళగిరి) శ్రీ మండలీక వెంకటేశ్వరశాస్త్రి (ఏలూరు), శ్రీ పోరాణి శ్రీనివాసాచార్యులు, (ఏలూరు) శ్రీ విద్యాశంకరస్వామి (బందరు), శ్రీ ఎస్. జి. జ. వరదాచారి (బందరు), శ్రీ జి. వి. గోపాలాచారి (విజయవాడ), శ్రీ కోటి కృష్ణాచార్యులు (గుంటూరు), శ్రీ భాగవతుల అన్నపూర్ణయ్యశాస్త్రి (రేపాలి), శ్రీ వేదాంతం జగన్నాథాచార్యులు (రేపాలి), శ్రీ కలూరి వీరభద్రశాస్త్రి (గుంటూరు), శ్రీ గాజులపల్లి హనుమంతశాస్త్రి (నెల్లూరు), శ్రీ పరశురామపురపు రాజు (కాకినాడ), శ్రీ సుబ్రహ్మణ్య దీక్షితులు (పుంగనూరు), శ్రీ ఆర్. పార్థసారథి అయ్యంగార్ (తిరుపతి), శ్రీ జి. వి. వి. ఎస్. సుదర్శనాచారి (తిరుపతి), శ్రీ కి. వి. రామానుజస్వామి (తిరుపతి), శ్రీ త్రివిక్రమ భారతీస్వామి (కుర్తాళం), శ్రీ సూర్యసింహాసనాధిపతి (అళ్ళగడ్డ), శ్రీ నందూరి అప్పలాచార్యులు (బందరు), శ్రీ జోధానందస్వామి (చింతలపూడి), శ్రీ శంకరానంద సరస్వతి (అళ్ళగడ్డ), శ్రీ నిరంగరాచార్యులు (రేపాలి.)

విద్యార్థులు సమాజ సేవ చెయ్యాలి

సమాజసేవా శిబిరానికి ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, మే 21: విద్యార్థి దశలో వే యుమందికు కచ్చితంగా సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనవలసిన అవసరాన్ని గుర్తించి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ నెల 17 నే సమాజసేవా కార్యక్రమ శిబిరానికి శాంతి ఆశ్రమంలో ప్రారంభోత్సవం జరుపుతూ తొట్టమొదటి విద్యార్థిబృందాన్ని అన్నారు. వి. ఎ. యస్. కళాశాల పాంఘిక సేవా అధ్యక్షుడు యీ శిబిరం నిర్వహించబడుతున్నది.

ఆశ్రమం ఉపాధ్యాయులు తంతిశాఖ డివిజనల్ ఇంజనీరు అయిన వి. యల్. యస్. మూర్తిగారు పతాకులకు స్వాగతం చెప్పారు. ఎ. వి. యస్. కళాశాల ప్రిన్సిపాల్ వి. యస్. పోమయాజిగారు పంఘ సేవా శాఖవారి కార్యక్రమాలను వివరిస్తూ నివేదిక సమర్పించారు.

విద్యార్థులు విరాడంబరంగా సమాజ సేవచేయాలని విశ్వనాథంగారు హితవు చెప్పారు.

ఎ. వి. యస్. కళాశాల అధ్యాపకులు, పంఘ సేవా విభాగం కార్యదర్శి అయిన శ్రీ కె. వి. అటాగూరు గారి కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసింది.

పశుపుల బీమాయోజన నిరోధక చర్యలు

అలూరు, మే 22: అలూరు జిల్లాలో పశువులకు బీమాయోజన రక్షణనిచ్చి రాష్ట్రంవారు జీతాలు తప్పనిసరిగా చేస్తున్నారు. ఈ జిల్లాలో మొత్తం పశువుల సంఖ్య 65 వేలు. 10 వ తేదీనుండి, జీతాలు చేయడం ప్రారంభించారు. ఈ పథకం 2 సంవత్సరములవరకు, అనులలో ఉంటుంది.

ఈ కేంద్రంలో కొత్త టెంపరమును అభివృద్ధి పరచవలసి "ఇంటరమీడియట్" గా తెస్తారు. ఈ యంత్రం గోడి గడ్డలను పొడుగుతుంది. 21 లోపల కొత్తగా 100 గడ్డలు పొడుగుతుంది. కర్నూలు జిల్లాలో గడ్డలుపొడుగు యంత్రం కలిగియున్న కేంద్రం, "అలూరు" ఒక్కటే.



బ్రాంచీలు: 10/75 పాత్రుల్ రోడ్, విజయవాడ. * 5 వ వడపుటగోపురంవీధి, మదురై.

CHARI

కుటుంబానికి అనుకూలమైన ప్యాకెట్‌లో నున్న
'అనాసిన్'
కొనండి.

ప్రతి కార్యయత్నం 32 మాత్రల 'అనాసిన్' ప్యాకెట్ కొనుటవల్ల మీకు 4 అణాలు ఆదా చేసుకొనెదరు. ఈ ప్యాకెట్ ఎల్లవేళలు మీతో సిద్ధంగా 'అనాసిన్'ను ఉంచుకొనగోరి మరుండుటం కొరకు ప్రత్యేకంగా ఉపకరించునది. ఎందుకంటే ఇది జాగ్రత్తగా తీసివేయుటకు కేవలం 4 నుండుటకు కలిగియున్నది.

1. అనాసిన్: అధికశక్తి నిచ్చు పెనుదనము మరియు జ్వరనివారణ యని ప్రఖ్యాతి గాంచిన పెనుదనమ్మోళగం. జ్వరాన్ని తగ్గించడంలో సాటిలేనిది.
2. కఫీన్: బలహీనతకి మరియు నిద్రమీద యిష్టంలేనందుకు కలిగిన పెనుదనని నివారిస్తూ వారణమిచ్చునది.
3. సిట్రిక్ ఆమ్లం: తీవ్రమైన అలసట మరియు జ్వర నివారణ యని ఖ్యాతి చెందినది.
4. అస్పిరిన్ సొల్యూబిల్: అది తలనొప్పి, మరియు అలాంటి నివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగపడుతున్నది.

'అనాసిన్' లోని యీ నాలుగు మందులు, జ్వర, తలనొప్పి, అలసట, కండ్లకొప్పి మరియు కంఠరాల నొప్పులనుండి క్షణంలో మరియు తీవ్రమైన నిమిషాలలో నివారించుటకు వరమని సూచ్యం తీసివేయుటకు తీవ్రమైన సంక్షోభ ఉపశమనం.

'అనాసిన్' 2 మాత్రల ప్యాకెట్‌లో మీకు లభించును

ఎల్లప్పుడును అనాసిన్ బళ్ళలో కాపలకనుకోరుంది

గంటల పంచాంగం

శ్రీ సుముఖ నం॥ జ్యేష్ఠ శు॥ చతుర్థి 1955 నం॥ మే 25 బుధవారం
బు॥ చతుర్థి 12-50 పుష 21-33
వర్జ్యం 10-30 ల 11-59 కు.
శు॥ పంచమి మే 26 గురువారం
గు॥ పంచమి 10-29 పుష్య 20-16
వ॥ వర్జ్యం 6-38 కు.

ఆంధ్రపత్రిక

ఒక లేయని యొకనింపిన
పరపర మృదియను తన మనంబున నగు దా
నొదుంబక పవనేయజనిని
కరాయణము పరమధర్మపరమములెల్లన్
(మహాభారతము

శ్రీ సుముఖ నం॥ జ్యేష్ఠ శు॥ చతుర్థి
బుధవారం

నిరుద్యోగం: గ్రామ పరిశ్రమలు

నిన్న మొన్నటివరకు ఇటు ప్రజలదృష్టీ అటు రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలదృష్టీకూడా ఆహార సమస్యమీదే కేంద్రీకృతమై వుండేది. అన్ని సమస్యలలో అతి ప్రధానమైన ఈ ఆహార సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వకృషి చాలా పరకు ఫలించింది. దేశావసరాలకు సరిపోనేగాక ఎగుమతికి సైతం సరిపోయేటంతగా దేశంలో ఈనాడు ఆహారధాన్యోత్పత్తి పెరిగింది. అధికాహారోత్పత్తి సాధనలో ప్రజలు ప్రదర్శించిన సహకారమేగాక, ప్రభుత్వం నిర్మించిన నీటి వనరులు కూడా ఇందుకుముఖ్యకారణమని చెప్పవచ్చు. ఆహారసమస్య తిర్వాత అంత ప్రధానమైనది వస్త్ర సమస్య. వస్త్రోత్పత్తి రంగంలో కూడా ప్రభుత్వం అద్భుతమైన అభివృద్ధినే సాధించింది తొలి ప్రణాళిక గడువు తీరకముందే లక్ష్యాన్ని మించిన వస్త్రోత్పత్తి చేశారింది. అయితే వస్త్రోత్పత్తి పెరిగినా, అతిహీనమైన కొనుగోలుశక్తి కారణంగా ప్రజలు ఈ అధికోత్పత్తి పూర్తిప్రయోజనాలను అనుభవించలేక పోతున్నారు.

నిరుద్యోగాన్ని నిర్మూలిస్తేనే తప్ప ప్రజలలో కొనుగోలుశక్తి పెరగదు. నిరుద్యోగ నిర్మూలనకు విధిగా పరిశ్రమలు అభివృద్ధికావాలి. అందుచేతే ఇటీవలివరకూ ఆహార సమస్యపై దృష్టిని లగ్నంచేసిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజలజీవన ప్రమాణాన్ని పెంచడానికి పరిశ్రమల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని వ్యవహరిస్తున్నది.

కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ద్వితీయ పంచవర్ష ప్రణాళికతో దేశంలో నిరుద్యోగ సమస్య చాలావరకు పరిష్కారమై పోతుందనీ, తృతీయ ప్రణాళిక అంతమయేనాటికి దేశవ్యాప్తంగా నిరుద్యోగసమస్యే వుండదని పోమీ ఇస్తున్నారంటే, కొత్త ప్రణాళికలలో పరిశ్రమల అభివృద్ధికి ఇవ్వదలచిన విశేష ప్రాధాన్యమే కారణం.

కేవల పరిశ్రమలను, తదితర భారీ పరిశ్రమలను పెంపొందజేసినంత మాత్రాన నిరుద్యోగ సమస్య ఎంతవరకు తీరిపోగలదన్నది అనుమానాస్పదమైన విషయం. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించి నేడు అగ్రరాజ్యాలని పేరు పొందిన వాటి అనుభవాలే ఈ సందేహానికి కారణం. "పెద్ద పెద్ద పరిశ్రమల స్థాపనవల్ల నిరుద్యోగ సమస్య ఎన్నిదశలింతగా పరిష్కారమవుతుందని వారింతే వారి మాటలు నేను నమ్మలేక పోతున్నాను. ప్రపంచం మొత్తంమీద తయారయే ఉక్కులో సగానికిమించి అమెరికా ఉత్పత్తి చేస్తున్నది. మోటారుకార్లలో నాల్గింట దాదాపు మూడు వంతులు కూడా అమెరికా తయారు చేస్తున్నదే. అయినప్పటికీ ఈ పరిశ్రమలలో మొత్తం 25 లక్షల మందికి మాత్రమే మా దేశంలో జీవనోపాధి లభ్యమవుతున్నది," అని లోగడ మన దేశంలో అమెరికా రాయబారిగా పనిచేసిన ఫ్రెడ్రిక్ బాల్డ్ చేస్తున్న ప్రకటనే ఇందుకు నిదర్శనం.

అందుచేత ఏ ప్రముఖ నగరాలలోనో భారీ పరిశ్రమలు స్థాపించినందువల్ల ప్రజలు జీవనోపాధి నిమిత్తం విస్తారంగా నగరాలకు ఎగబాకడమేజరుగుతుందిగాని దానివల్ల గ్రామావసరాలు తీరవు పైపెచ్చు ఇప్పటికే కిటకిటలాడుతున్న నగరాలలో కొత్తసమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన వ్యవసాయం దెబ్బతినడం జరుగుతుంది. కాబట్టి ప్రజానీకం ఎక్కువగా నివసించే గ్రామసీమలలోనే ప్రజల జీవనోపాధికి అనువైన వృత్తుల నిమిత్తం కొత్త పరిశ్రమలను స్థాపించడం, వున్నవాటిని విస్తృతం చేయడం అవసరం. మన దేశంలో కూడా కుటీర పరిశ్రమలను జపాన్ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవచ్చుననే అభిప్రాయం కొందరికి ఇప్పటి వరకూ వుంటూవచ్చింది. ఇది సరిఅయిన అభిప్రాయం కాదని ప్రస్తుతం దూరప్రాచ్య దేశాలలో పర్యటన సాగిస్తున్న ఆంధ్ర వాణిజ్యమండలి ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జె. వి. సోమయాజులుగారి ప్రకటనవల్ల స్పష్టపడుతున్నది జపానులో కుటీరపరిశ్రమలు ప్రధానమైన భారీపరిశ్రమలకు సహాయ పరిశ్రమలగా మాత్రమే వృద్ధి చెందుతున్నవని వీరు అంటున్నారు. కాబట్టి మన కుటీర పరిశ్రమలఅభివృద్ధికి విలక్షణమైన, విశిష్టమైన, జాతీయ సంప్రదాయానుగుణమైన విధానాన్నే అనుసరించవలసి వుంటుందని స్పష్టపడుతున్నది. భారత ప్రభుత్వం భారీ పరిశ్రమలనీ, మధ్యరకం పరిశ్రమలనీ, గ్రామ కుటీర పరిశ్రమలనీ మూడు తరగతులగా విభజించి వాటి అభివృద్ధిని తలపెట్టడం హర్షించదగినదనీ విషయం.

నూనెల ఉత్పత్తి, దంపుడు బియ్యం, నూలు వడుకుడు, చేనేత మొదలైన గృహ, గ్రామపరిశ్రమల విషయంలో అఖిలభారత ఖద్దరు, గ్రామపరిశ్రమల సంఘం వారు ప్రశంసార్హమైన కృషి చేస్తున్నారు. ఈ సంఘం ఈ నెల ప్రారంభంలో పూరీలో సమావేశమై సర్వదా ఆచార్య వినోబా భావే "ఈ పరిశ్రమలను అభివృద్ధిచేసే విషయంలో ఏగ్రామానికి ఆ గ్రామం స్వయం సంపూర్ణంగా తయారయేటట్లు చూడాలి," అని హితబోధ చేశారు. సమాజవికాస కేంద్రాలలో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయడంలోను, వీటి ద్వారా నిరుద్యోగ నిర్మూలనాన్ని సాధించే లక్ష్యంతో ద్వితీయ ప్రణాళికను రచించడంలోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదార్యభావే భావాలకు సముచితస్థానం ఇవ్వవలసి వుంటుంది.

తిరుపతి క్షేత్రానికగల ఉజ్వల భవిష్యత్తు

ఉద్యోగులతో సఖ్యతగా ఉండమని (శ్రీ) గోపాలరెడ్డి హితవు

తిరుపతి, మే 23: "విశ్వవిద్యాలయ కేంద్రంగా రూపొందిన తిరుపతికి ఉజ్వలభవిష్యత్తు వున్నది. దేశంలో గొప్ప సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లగలదు. ఉదకమండలంను బోలిన ప్రదేశం ఆంధ్రలో లేదు. కనుక ఉదకమండలంవలె తిరుమలై అభివృద్ధిచెందవచ్చు" అనిముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నిన్న సాయింత్రం పురపాలక సంఘంవారు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానంగా అన్నారు.

అధ్యక్షుడు శ్రీ రామస్వామి గారు స్వాగతమిచ్చి సభ్యులను పరిచయం చేశారు. సభలో జరిగిన సమావేశంలో శ్రీ అనంతశయనం అయ్యంగారు, శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు, ఉన్నతి ప్రభుత్వోద్యోగులు పాల్గొన్నారు.

శ్రీ రామస్వామిగారు సమర్పించిన పత్రం చదువుతూ పట్టణ మంచినీటి పరిఫరా అత్యంత అవసరమనీ, యీ విషయమై ప్రభుత్వం శ్రద్ధ వహించాలనీ కోరారు. అందులో యింకా యిలా పేర్కొన్నారు: స్వర్ణముఖి, కల్యాణీనదులసంగమస్థానం పట్ట దుందిగిరి సమీపంలో రెండవ బాలని త్రవ్వుటకు ప్రభుత్వం ఉత్తరువు లివ్వాలి. దీనివలన పట్టణానికిరు పరిఫరా కాగలదు. ఇది చాలా అవసరమైన విషయం. కొత్తప్రతిపాదనంచి తిరుమలై వరకు గలరోడ్లను కనీసతీర్థం జలమాతం పద్దకు వచ్చేరోడ్డును దేవస్థానంవారికి అప్పగించాలని కౌన్సిల్ నిర్ణయించింది. ప్రభుత్వంకూడ అంగీకరించింది. కాని దేవస్థానంవారు తిరుమలకు కాకు వచ్చు పుణ్యజనులపై పన్ను విధింపు మినహాయింపుకై ఎదురుచూస్తున్నారు. కనుక ప్రభుత్వం యీ విషయంలో వెంటనే ఉత్తరువులివ్వాలి. పట్టణ జనాభా పెరుగుదలదృష్ట్యా పట్టణ పరిహద్దులను పెంచాలని కౌన్సిల్ వారు యిదివరలో తీర్మానించారు. దీనికి ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాము. ఇదివఱకు పేపర్ మిల్లుగాని, ఇంపీరియల్ బ్యాంకు బ్రాంచిగాని స్థాపించి పురజనుల యిబ్బందులు తీర్చాలి. బస్సులలో ఇదివరకే వచ్చేవారిపై యాత్రీకుల పన్నువిధించాలి. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘంలో పురపాలక సంఘానికి ప్రాతినిధ్యం యివ్వాలి. పంటపెరుకు విక్రయదేశాలను ప్రభుత్వం ఏర్పాటుచేయాలి.

ప్రభుత్వ కృషిని పేర్కొనలేదు

స్వాగతప్రత్యుత్తరానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి యిలా ప్రసంగించారు: స్వాగతపత్రంలో కౌన్సిల్ వారు ఏమి కావాలో తెలియజేశారేగాని ప్రభుత్వం నుంచి వారేమి లభించినదో తెలియజేయలేదు. ఇదివఱకెన్నో బడిన విశ్వవిద్యాలయంగురించి హర్షం ప్రకటిస్తూనయినా వ్రాయలేదు. ఈ విశ్వవిద్యాలయం లలితకళల, సాంస్కృతిక అభివృద్ధికి ఉద్దేశించబడింది ప్రజలు యీ విశ్వవిద్యాలయానికి పూర్తిసహకారమివ్వాలి.

ఇదివఱకే పరిశ్రమల పథకం సంగతి 1937 లో నేను మదరాసు స్థానికస్వపరిపాలన మంత్రిగా ఉన్నప్పటినుంచీ వుంటూ ఉన్నదే. దేశం యింతవుత్పత్తి అభివృద్ధి గాంచుతున్నా, యీ చిన్న పథకం యెందుకు అమలు జరగలేదో వింతగా వున్నది. అయితే యుద్ధకాలంలో ఏ పనులూ జరగనిమాటనిజమే. సంటూరు నీటిపరిఫరా పథకానికు 1 కోటి రూ, విజయవాడ నీటి పరిఫరాకు 50 లక్షలు ప్రభుత్వం మంజూరుచేసింది. వాటితో తిరుపతిని పోలిస్తే యింతే చిన్నవి అనిపించు మంచినీటి పరిఫరా, మురుగునీటి పారుదల పథకాల పరిశీలనకు ప్రభుత్వం ఒక కాంటరీ ఇంజనీరును నియమించింది. త్వరలో యీ పథకాన్నికూడా పరిశీలించి అవసరమైన సహాయం చేస్తాము. పైగా విశ్వవిద్యాలయ స్థాపనలో యీ విషయం చాలా ప్రాధాన్యత వహించింది.

ఇక తిరుమలకువచ్చే రోడ్ల విషయమై దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారిగా కూడా సంప్రతించాను. ఎక్కడో పరకు నిర్వహణబాధ్యత వహించాలి. ఈ సమస్య త్వరలోనే పరిష్కార మవుతుందనీ, పెషెంబరులో జరిగే ప్రభోత్సవంనాటికి రోడ్లు పరిస్థితి స్థితిలో వుండగలదనీ ఆశిస్తాను.

యాత్రికులపై పన్ను అసమంజసం

ఇక పన్ను ప్రయాణీకులపై యాత్రికులపన్ను విధించాలనడం సాధ్యమూ కాదు, సమంజసమూ కాదు. ఇంపీరియల్ బ్యాంకిస్థానే త్వరలోనే సేటి బ్యాంకి రాబోతున్నది. దీని బ్రాంచి ఒకటి యిక్కడ నెలకొల్పమని కోరుతాను. పేరే సబ్ ట్రెజరీ పెట్టాలంటే ఏటా ప్రభుత్వానికి రూ. 50 వేలు సుమారుగా ఖర్చు అవుతుంది.

దేవస్థాన ధర్మకర్తల సంఘంలో కౌన్సిల్ వారు ప్రాతినిధ్యం కోరడం సమంజసమేగాని ప్రస్తుతానికి తిరిగబడకూడదు, ఎందుకనగా, ధర్మకర్తలసంఘ అధ్యక్షులు శ్రీ వి. సోమయ్యగారు యీ జిల్లావారు, పైగా స్థానిక కార్యవర్గ సభ్యులు శ్రీ వాదమని రెడ్డిగారు ఆ సంఘంలో సభ్యులుకూడాను. అవసరమైతే తిరుమల తిరుపతి దేవస్థానం ఒక్కటి అంతే కాకుండా సంబంధించిందే మాత్రమే కాదు. యావత్ రాష్ట్రానికీ, జిల్లా నివాసులకూడ సంబంధించినది. కనుక అనేక విషయాలు దేవస్థానంవారు చూడాల్సి వున్నది.

తిరుపతిమటూ అడవులున్నవి. ఇవి పట్ట పంటచెరుకు కొరతి ఏర్పడినదంటే ఆశ్చర్యంగా వున్నది. దీనికి కారణాలు ఏమిటో విచారించమని జిల్లా కలెక్టరును, జిల్లా అటవీ శాఖోద్యోగిని ఆదుగుతాను. ఇక ప్రభుత్వమే స్వయంగా విక్రయిడిపోలు నెలకొల్పడం సాధ్యంకాదు. ఎందుకంటే యుద్ధకాలంలో మాత్రమే అలా జరిగింది. ఇప్పుడు ఆపరిస్థితులు లేవు. స్థానికాధికారులే ఈ సమస్యను పరిష్కరిస్తారు.

పురపాలకసంఘ సభ్యుల బాధ్యతలు రోజురోజుకీ ఎక్కువవుతున్నవి. పరస్పరసహకారం, కమీషనరుతో సమన్వయత నిస్సిపల్ ఇంజనీర్లతో సమన్వయతగా ఉండడం అవసరం.

పురపాలక సంఘాల ఎన్నికలు

ప్రస్తుతానికి ప్రభుత్వం ఏనిర్ణయమూ తీసుకోకపోయినప్పటికీ, ఆంధ్రలో పురపాలక సంఘాలకు ఎన్నికలు వచ్చే సెప్టెంబరు, అక్టోబరులలో జరుగగలవు. ఇప్పటికే సభ్యులు ప్రజలతో సంప్రదించేశారో చెప్పకోవడానికి అవకాశం లభిస్తుంది. ఇప్పటికే, వారికి పోటీలు తిరిగి ఎన్నుకోవచ్చు.

చిరుమలకు చాలామంది వచ్చి యిక్కడ రోజులుండకుండా వెడుతూ వచ్చారు. ఇక్కడ చాలా హాయిగా ఉన్నది. దేవిలో విశ్రాంతి తీసుకోవడానికి ఉదకమండలంను బోలిన ప్రదేశం ఆంధ్రలో లేదు. కనుక ఉదకమండలంవలె తిరుమలలూడా అభివృద్ధి చెందవచ్చు.

శ్రీ వి. వెంకట మునిచెట్టిగారు వందనాలు సమర్పించారు.

శిల్ప పారిశ్రామికుల విజ్ఞప్తి

శ్రీ వెంకటేశ్వరస్వామివారి విమానానికి బంగారు పూత వేయడానికి జరుగుచున్న పనులను ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు దూరారు. శ్రీ అన్నారావుగారు అటట జరిగే పనిని గూర్చి వివరించారు.

శిల్ప పారిశ్రామిక సంఘం వారొక విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ కంచు, రాగి, ఇత్తడి పరిశ్రమలకు, కొయ్యబొమ్మల పరిశ్రమలకు, దేవళ శిల్పానికి అనగారాతి, కంచు, విగ్రహములు, చెక్కడములు విషయంలో అశాదిగా ఖ్యాతి వహించి యున్న తిరుపతిలో నేడు సుమారు 100 శిల్ప పారిశ్రామికుల కుటుంబాలు జీవనోపాధిపై ఆధారపడుచున్నవనీ యీ పురుద్ధరణకు, అభివృద్ధికి ప్రభుత్వం చేయూతి నివ్వాలనీ కోరారు. చేతిపరిశ్రమల సహకారసంఘం తిరుపతిలో స్థాపించాలని అర్థించారు.

ముఖ్యమంత్రి యీ విషయమై తగు శ్రద్ధ వహిస్తామన్నారు.

నాట్యకళ అభివృద్ధి

అమెచ్యూర్స్ సంఘ అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వర హైస్కూలు పోలు లో శ్రీ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

శ్రీ వి. యస్. వెంకటనారాయణ స్వాగత మిచ్చారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో లలితకళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాముఖ్యత యివ్వాలన్నారు.

శ్రీ కొజవాడి గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ నృత్య సంగీత ప్రదర్శనాలతో రంజింపజేసిన కుమారి రాజేశ్వరి, వి. యస్. పద్మావతి, లీలావతి, శశి లను అభినందించారు, కళలు అభివృద్ధి చెందితే చేసేగాని, విద్యా విషయంగాను, పారిశ్రామికంగాను ఎంతో అభివృద్ధి సాధించినా, అంత గొప్ప విషయం కాదన్నారు. ప్రజలు లలితకళలను పోత్సహించాలన్నారు. కాలికలు వృత్తి ప్రదర్శనపట్ట దూరుగున్న ఆసక్తికి హర్షం ప్రకటిస్తు త్వరలో దాక్షిణాత్యులలో ఆంధ్రను పోల్చవచ్చన్నారు. విద్యార్థులంగలో జరుగుచున్న అభివృద్ధిని సమీక్షించారు. హరిజనాభివృద్ధి కార్యకలాపాలు వివరించారు.

శ్రీ కె. మునిరెడ్డిగారు వందనము లర్పించారు. (స్వ. వి.)

మైసూరులో విద్యాభివృద్ధి

రెండవ ప్రణాళికకు పథకం

మైసూరు, మే 23: ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రమందు సాంఘిక విద్యకున్ను, గ్రంథాలయాల అభివృద్ధికిన్ను రూ. 223 లక్షలు లభ్యపు అంచనాతో ఒకపథకాన్ని మైసూరు పరిషత్ విద్యా కార్యనిపుణులవారు రాష్ట్ర ప్రభుత్వానికి సంపించారు.

1956-57 లో రాష్ట్ర జనాభా 10850000 ఉండవచ్చునని, అంటే 1951 జనాభాకన్నా 10 లక్షలు ఎక్కువనీ, 1951 జనాభా 9848684 అనీ కొన్నిలు వారు లెక్కలు చూపారు. ఈ మొత్తం జనాభాలో పరిషత్ జనులు-అడ, మగ సహా-సుమారు 52 లక్షలుంటారు. వారిలో (1951 జనాభా లెక్కలను బట్టి) సుమారు టికి 25 మంది అక్షరాస్యులుంటారు కనుక కొన్నా మిగిలిన సుమారు 89 లక్షలమందీ నిరక్షరాస్యులుగానే ఉండిపోతారన్నమాట.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో పంచవత్సరానికి 2 లక్షల చొప్పున 10 లక్షల మందిని అక్షరాస్యులను చేయవచ్చునని కొన్నిలువారు అభిప్రాయపడుతున్నారు. పంచవత్సరానికి రూ. 15 లక్షల ఖర్చు అంచనాతో ప్రతియేడూ 10 వేల తరగతులు ప్రారంభింపబడితాయి. వీటి పర్యవేక్షణకు ఇంకొక రూ. 4,80,000 కూడ ఖర్చవుతుంది. మొత్తంపై ఈ అక్షరాస్యతా కార్యక్రమానికి ద్వితీయ ప్రణాళిక అయిదేండ్లమీదా మొత్తం సుమారు రూ. 99 లక్షలవుతుంది.

రాష్ట్రంలోని 17,000 గ్రామాల్లో ప్రతిదానియందూ కనీసంఒక్క పైనా గ్రంథాలయం ఉండాలని కొన్నిలు వారి ఆశయంగా కనిపిస్తున్నది. ప్రస్తుతం ఇట్టి గ్రామ గ్రంథాలయాలు రాష్ట్రంలో 2200 మాత్రమే ఉన్నాయి. ఒక కేంద్ర గ్రంథాలయమూ, 10 జిల్లా గ్రంథాలయాలు, 100 మొదటి (ఎ) తరగతి గ్రంథాలయాలూ, 500 బి-తరగతి గ్రంథాలయాలూ, సి-తరగతి గ్రంథాలయాలు 8 వేలూ ఉండాలని కొన్సిల్ వారి పథకంలో నిర్దేశింపబడింది.

రిక్షావాలాబాబూరావు కేసు

జూన్ 21 నుంచి విచారణకు నిర్ణయం

బాగపూర్, మే 24: ప్రధాని నెహ్రూను హత్యచేయబోయినందుకు బాబురావు అనే రిక్షావాలాపై పెటిషనుకు విచారణ జూన్ 21 నుంచీ జరుగుతుంది.

ముద్దాయి తన తరఫు పాత్రీగా ప్రధానినే పేర్కొన్నందున ఆయన అభిప్రాయాన్ని బట్టి ఈ తేదీ నిర్ణయించబడినది.

బాగపూరు జిల్లా సెషన్స్ జడ్జి నేడు ఈనిర్ణయం చేశారు. ఇవ్వాళే కోర్టులో బాబురావు నోరువిప్పి ఒక మాటఅయినా మాట్లాడలేదు. తన తరఫున వకీలును పెట్టుకోనేదీ లేనిదీ కూడా తెలపలేదు.

ఉద్యోగనిబంధనల సంస్కరణావశ్యకత

కడలూర్, మే 24: ప్రభుత్వోద్యోగులకు వర్తించే ప్రస్తుత నిబంధనలు రాజ్యాంగవిధానములోని ప్రాథమిక హక్కులకు అనుగుణం కాకపోవడంవల్ల వాటిని పరిశీలించవలసి యుమైనదని విచారించడానికి ఒక హైకోర్టు జడ్జి అధ్యక్షతతో అధికార సంఘాన్ని నియమించాలని యీనాటి యిక్కడ జరిగిన జాతీయకాంగ్రెస్ ఆఫీసర్ల సమావేశంలో కోరారు.

ఉప్పు ఉత్పత్తిదార్ల అభ్యర్థన

మదరాసు, మే 23: మదరాసు ఆంధ్ర రాజ్యాలలో ఉప్పు ఉత్పత్తి పరిశ్రమదారు నిన్న యిక్కడ సమావేశమై లవణము ఉత్పత్తిమీద విస్తీర్ణాన్ని బట్టి పెన్నును విధింపరాదని ప్రభుత్వంను కోరుతూ తీర్మానం చేశారు. 10 ఎకరాల విస్తీర్ణం వరకు ఉత్పత్తి అయ్యే ఉప్పునకు మినహాయింపు నిస్తున్నందు కృతజ్ఞతను వెల్లడిస్తూ యీ రీతిగా కారతిమ్యం చూపడం వల్ల పరిశ్రమకు బాధకం కలదనీ అందుచేత పూర్తిగా మినహాయింపు వర్తింప చేయాలనీ విన్నవించారు.

శ్రీ కె. సి. రెడ్డి

చెంగుచూరు, మే 24: ప్రధాని నుంచి అత్యవసరపిలుపువచ్చినందువల్ల యూనియన్ ఉత్పత్తిమంత్రి కె. సి. రెడ్డిగారు ఇవాళ ఉదయం ఢిల్లీకి వెళ్లారు.

సరిహద్దు ప్రాంతాలలో అల్పసంఖ్యాకవర్గాల రక్షణ

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ హామీ

బరంపురం, మే 20: రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం వారి సిఫార్సుల ఫలితంగా వివిధ రాష్ట్రాల పరిహద్దులనూ సవరించడం జరిగినా పరిహద్దు ప్రాంతాలలో కొన్ని భాషలు మాట్లాడే అల్ప సంఖ్యాకులు ఉండకతప్పదు. అటువంటివారి రక్షణ విషయంలో తగు శ్రద్ధ వహించాలన్న విషయాన్ని అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం గుర్తించింది. ఈ విషయం గురించి కాంగ్రెసు కార్యవర్గం పనుగ్రమైన తీర్మానం చేసిందని ఈ నెల 11 వ తేదీన తినను చూడడానికి వచ్చిన ఒక రాయబార వర్గానికి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ చెప్పారు. విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు అయ్యదేవర కాళేశ్వరరావుగారి నాయకత్వాన అఖిల ఒరిస్సా ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు కార్యదర్శులు శ్రీ ఎమ్. వి. రమణరావు, జె. వి. రమణమూర్తిగారలూ, అఖిలభారత భాషా అల్ప సంఖ్యాక వర్గాల మహాసభ కార్యదర్శి శ్రీ సి. రామమూర్తి, శ్రీయుతులు జి. కృష్ణమూర్తి, శ్రీపాద వెంకటేశ్వర్లు, ప్రహ్లాదరాజు సన్యాసిరాజు, డా. పి. వెంకటం, జి. నారాయణమూర్తిగారలు ఈ రాయబారవర్గంలో పాల్గొన్నారు.

ఒరిస్సాలో ఆంధ్రుల అవసరాలను వివరిస్తూ ఈ రాయబారవర్గంవారు కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి సమర్పించారు.

అల్ప సంఖ్యాక వర్గాలభాష సంస్కృతి విద్యాఉద్యోగసౌకర్యాలు మొదలయిన వాటినిగురించి కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం చేసిందనీ, ఆతీర్మానాన్ని అమలుజరిపే సందర్భంలో పొరపాటేమైనా జరిగితే కాంగ్రెసు అధికార వర్గంవారికి అవసరం తెలియచేయ వచ్చునని శ్రీ ఢేబర్ చెప్పారు.

గంజామ్, కోరాపుట్టి జిల్లాలలో లోగడవుంటూ వచ్చిన ఆంధ్ర కాంగ్రెసు అధీన సంఘాల విషయం ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఉన్న రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు సురోక్ రాష్ట్రంలో అధీన సంఘాలు ఉండరాదని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. మొత్తం దేశానికంతటికీ వర్తించే యీ విధానాన్ని మార్చడానికి వీలులేదనీ రాష్ట్రాల సరిహద్దులను సవరించే సందర్భంలో యీప్రాంతాలు ఆంధ్ర రాష్ట్రంలో చేరితే అప్పుడు అక్కడి కాంగ్రెసు సంఘాలను కూడా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుకు అనుబంధించవచ్చునని శ్రీ ఢేబర్ వివరించారు.

1954 అక్టోబరులో జరిగిన సంఘర్షణలో పర్లాకిమిడి ఆంధ్రుల మీద కేసులు పెట్టారు. ఆంధ్రులు పుష్కరుల మధ్య సన్నిహిత సమరస సంబంధాలు ఏర్పడడానికి వీలుగా ఆకేసులను ఉపసంహరింపచేసే విషయంలో కాంగ్రెసు కార్యవర్గం చేయగలిగిన దంతా చేస్తుందని కూడా కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

బ్రహ్మపుత్ర వరద

డిబ్రుఘర్ (అసాం) మే 23: బ్రహ్మపుత్ర వరద గత 24 గంటలలో 18 అంగుళాలు హెచ్చింది. నదికి ఉత్తర తీరమున చాదాపు డజను గ్రామాలు మునిగిపోయినవి.

శ్రీ వి. కె. కృష్ణమేనన్

హాంగ్ కాంగ్, మే 24: శ్రీ వి. కె. కృష్ణమేనన్ ఇవ్వాళే ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. వీరు గురువారంనాడు అక్కడికి చేరతారు. ఇక్కడి నుంచి బయలుదేరే ముందు వీరు ప్రకటనేమీ చేయలేదు.

తిరుకొచ్చిలో జనాభా రద్దీ

ఇతర రాష్ట్రాలకు తరలించే పథకం

న్యూఢిల్లీ, మే 24: విశేష జనాభాతో రద్దీగా వుంటున్న తిరుకొచ్చి రాష్ట్రంనుండి దాదాపు 50 వేలకుటుంబాలను జనాభా కాస్త పల్చగా వుండే అస్సాం, మధ్యభారత్, మధ్యప్రదేశ్, భోపాల్, ఒరిస్సా, బొంబాయి రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు, అండమాన్, నికోబార్ దీవులూ మొదలైనచోటకు తరలింపచేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గోవిందమీనన్ అంగీకరించినట్లు పార్లమెంటుసభ్యుడు (కేరళ) సి. పి. మాడిన్ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏర్పాట్లపట్ల ప్లానింగు కమిషన్వారు సుముఖంగా వున్నారట.

ఈ పథకాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని మీనన్ యీ సందర్భంలో కోరారు.

రంజాన్ ఉత్సవాలు

న్యూఢిల్లీ

రాజధాని ప్రజలు రంజాన్ ఉత్సవాలను ఈవేళ అతిఉత్సాహంగా, ఆనందంగా జరుపుకున్నారు. అన్ని మసీదులలోనూ ప్రార్థనలు జరిగాయి. జమామసీద్ అని ప్రసిద్ధిపొందిన మసీదులో జరిగిన ప్రార్థనలలో భారతీయ ప్రముఖులు, ఉన్నతాధికారులతో బాటు భారతి దేశంలోని సాదీఅరేబియా రాయబారికూడా పాల్గొన్నారు. మసీదులు, ముస్లీములు నివసించే ప్రాంతాలు ఉత్సవ కళతో శోభిస్తున్నవి. ముస్లీములు ముస్లీములు ముస్లీములు హిందువులు భాయ్ భాయ్ అనుకున్నారు. సెలగోలల పరామర్శలను ప్రార్థనలను అంతించేసి ఈ పుణ్యదినమును దానధర్మాలు మెండుగా జరిగాయి. యాచకులకు ఈరోజు నిజమైన పండుగ అయింది.

బొంబాయి

ఈవేళ యిక్కడి ఆజాద్ మైదానంలో జరిగిన రంజాన్ ప్రార్థనలలో 15 వేలకు పైగా ముస్లీములు పాల్గొన్నారు. భారతి ప్రభుత్వ విద్యాశాఖమంత్రి మౌలానా అజాదుముస్లిమ్ దేశాల రాయబారులు ఈప్రార్థనలలో పాల్గొన్నారు.

ప్రార్థనల అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, మేయర్ శ్రీ పుష్పాగారలు సగరముస్లిమ్ బాధులకు అభినందనలను, శుభాకాంక్షలను అందజేశారు.

అనేక ఇతర మసీదులలో కూడా ప్రార్థనలు జరిగాయి.

రంజాన్ కలహం

రాయదుర్గం, మే 21: పామ్మామసీదువద్ద నిన్న సాయింత్రం ప్రార్థన సందర్భంలో హానీఫలకు, ఆలేఖాడీలకు ఘర్షణ జరిగింది. కొట్లాటలో కొందరికి గాయాలు తగిలినవి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కాళహస్తిలో 20 దుక్కుల వర్షం

కాళహస్తి, మే 20: గత 8 రోజులుగా యిదట సుమారు 20 దుక్కుల వర్షం పడినది. చెరువులకు కొంగా నీరు వచ్చింది. రైతులు పైర్లు వేయడానికి సిద్ధపడుతున్నారు.

ఈ వర్షాల మూలంగా రైళ్ళ రాకపోకలకు చాలా అవరోధం కలిగింది.

ఎగుమతులపై రేవులలో అదనపు సుంకాల వసూలు

వాణిజ్యమంత్రి హెచ్చరిక ఫలితంగా విదేశీ నౌకా కంపెనీలలో సంచలనం

కలకత్తా, మే 23: జూన్ ప్రారంభమునుండి కలకత్తా, బొంబాయి మద్రాసు రేవుల నుండి ఎగుమతి అయ్యే సరుకుల ఛార్జీలపై ఎక్ఛార్జి విధిస్తామని బెదరించిన విదేశీయ నౌకా వాణిజ్య కంపెనీలు తమ నిర్ణయము మార్చుకునే అవకాశం వున్నది.

ఈ కంపెనీలవారు మే 25 వ తేదీనాడు యూనియన్ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కృష్ణమాచారి చేసిన ప్రకటనదృష్ట్యా తమ నిర్ణయమును పునఃపరిశీలిస్తారు. విదేశీయనౌకా వాణిజ్య కంపెనీలు సర్ఛార్జీ విధించినట్లయితే ప్రతి శ్రీయులు చేయడమవుతుందని ఆచారిగారు స్పష్టంచేశారు.

ఇది యిలావుండగా కలకత్తా రేవులో పనిజాప్యం తో లగిపోయింది. పనులు

రిజన వసతి ...పైనిర్ణయాలు

(... విలేకరుబాబు)

... నిర్ణయాలు చేసింది.

...ర్థి వసతి గృహాలు

...రిజన విద్యార్థి వసతి గృహాలను ... మంత్రులచ్చన్నగారు వేరుగా ... రాష్ట్రంలోని హరిజన ... విద్యార్థి వసతి గృహాలన్నింటినీ తీసు... జిల్లాపరిషత్ పరిధిలోకి ... విషయాన్ని ప్రభుత్వం ... ప్రతిపాదిస్తున్నది. సరిగా ఏడిపించడం ... ఫిర్యాదులు వచ్చిన హరిజన ... విద్యార్థి వసతి గృహాలను గురించి ఒక ... పంపించబలపడింగా హరిజన ... డైరెక్టరును కోరాము. ... నిర్వహించ బడడంలేదని ఫిర్యా... ప్రభుత్వమే తీసుకుని నడిపిం... ఇవి ... విద్యార్థి వసతి గృహాలను ... ప్రభుత్వమే తీసుకొని నడిపడం వల ప్రభు... ఉద్దేశం ఇదేనట. ఉదాహరి... విశాఖపట్టణంలో బాలురవిద్యార్థి... గృహం ఒకటి, కాకినాడలో ... బాలికల వసతిగృహం ఒకటి వున్నవి ... ఇప్పటి పాలనరాల అధ్వ... లో నడపడమే కొనసాగుతుంది ... నిర్వహించబడడం లేదనిఫిర్యా... వచ్చిన, విద్యార్థి వసతి గృహా... పోర్కొంటూ హరిజన సంక్షేమ ... డైరెక్టరు దృష్టికంచి నివేదిక ... ప్రభుత్వం పర్యవేక్షణం ... నిర్వహిస్తుంది.

పిల్లలకు మధ్యాహ్న భోజనం

...రిజనులు అధికంగావున్న ప్రాంతా... పాఠశాలల్లో విద్యార్థులకుమధ్యా... భోజనం ఏర్పాటు చేసే ... గురించి లచ్చన్నగారు ఇల్లా ... ఈ భోగ్యం పిల్లలకు ... చేస్తున్నారన్న ఫిర్యాదు ... ఇటువంటి పాఠశాలలు ... 400 ... ఒక్కొక్క పిల్లవాడికి ... భోజనం ఏర్పాటుచేయింద ... రెండున్నర అణాలవుతుంది ... విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ... తీసుకొని ప్రస్తుతం ... ప్రభుత్వమే తీసుకొని నడిపడం వల ప్రభు... ఉద్దేశం ఇదేనట. ఉదాహరణ

న్యూఢిల్లీలో యూ నెల 21 న జరిగినట్టుల పలహ పంపు పనూపేళ దృశ్యం. క్రియంతులు టి. టి. కృష్ణమాచారి, యస్. కె. పాటిల్, డి. పి. కర్మార్కర్ ప్రభృతులను చూడవచ్చు.

భారత జాతీయ విద్యార్థి యూనియన్ పక్షులత రాష్ట్రపతి పంపాపిస్తున్నప్పటి దృశ్యం.

రాష్ట్రపతి ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణమాచారియారు మాస్కో విమానాశ్రయంలో ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం. భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి వీరు నాయకత్వం వహిస్తున్నారు.

జాతీయ పునర్నిర్మాణంలో స్త్రీలకు శ్రద్ధ అవసరం

పాతఆచారాలను త్యజించమని శ్రీ నెహ్రూ ప్రబోధం

న్యూఢిల్లీ, మే 23 : భారత పౌరులందరు దేశ పునర్నిర్మాణంలో అధికంగా ప్రమేయం పెట్టుకోవలసిందనీ, తాము భారతదేశాన్ని గూర్చి కంటున్న కలలను యథార్థం చేసుకోవలసిందనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కోరారు.

ఇది ఆలుయుగంకుళ్ శ్రీరేమ, పురుషులేమ అంతా శ్రమ యొక్క పద్ధతిని తమ ఆలోచనలను, మేధస్సును మలుచుకోవాలని గూడా ఆయన తమ సందర్శంలో సూచించారు. అట్లు చేసి నపుడే మనం మన అన్ని సమస్యలను పరిష్కరించుకో గలుతాం, లేకపోతే లేదు అని ఆయన హెచ్చరించారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం వారు ఏర్పాటుచేసిన శ్రీ వ్యవసాయ రంగ సమావేశంలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఈ మాటలు చెప్పారు. ఈ సమావేశం ఏడురోజులనుంచీ జరుగుతోంది. నేటితో సమాప్తమైంది.

ఈ సభలో మాట్లాడుతూ ఇవ్వాళ ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీలను పాత ఆచారాలను వదలివెయ్యవలసిందనీ, ప్రస్తుతం పరిస్థితులకు అనుగుణంగా కొత్తఆచారాలను అనుసరించవలసిందనీ కోరారు. దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం, ఇవి మహా పెద్దసమస్యలుగా వున్నాయి. మంత్రులతోను, ఇంద్రజాలంతోను ఇవి పరిష్కారంకావు. ప్రభుత్వం ఈ విషయమై చేసినపని గిట్టనిదైనా, అంతిమాత్రంచాలదు. ప్రజల సహకారంవల్లనే పరిస్థితి పూర్తిగా బాగుపడుతుంది అన్నారు.

ప్రధాని ఈ సందర్భంలో కమ్యూనిటీ ప్రాజెక్టులనుగురించి గూడా ప్రస్తావించారు. ఇది బ్రహ్మాండమైన కృషి. ప్రజలను బాగా ఆకర్షిస్తోంది. గ్రామప్రజల్లో ఇందువల్ల నవజీవనశక్తులు ఉద్భవిస్తున్నాయి. ఈ కృషివలనిమంచి అనుభవాలు జనం గ్రహించారు.

అందులో పాల్గొంటున్నారు. దేశంలో సంఘటితమైన కృషిలో అందరూ పరే కాంగ్రెస్ వాళ్లు ఖచ్చితంగా పాల్గొనవలసివుంది. ముఖ్యంగా కమ్యూనిటీ ప్రాజెక్టు పనుల్లోను, జాతీయ విస్తరణ కార్యక్రమాల్లోను పాల్గొనాలి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ వారి బాధ్యతలు ఎక్కువైనాయి. పూర్వం దేశం స్వాతంత్ర్యం కోసం కృషి చేసినట్టే కాంగ్రెస్ వారులు ఇప్పుడు దేశాభ్యున్నతికి కృషి చెయ్యాలి.

కాంగ్రెస్ లేకుండా ఈ దేశంపైకి అంటూ రావడం కష్టం. అదే లేకపోతే దేశంలో అభ్యుదయ కృషి ఎంతో మాత్రం జరిగివుండేది కాదు. అనతి కాలంలో ఇంతటి అభివృద్ధి సాధ్యం అయి వుండేదికాదు. అందువల్ల మన భారతి నిర్మాణంలో కాంగ్రెస్ వారు లు అపారంగా కృషి చేయవలసివుంది.

ప్రపంచం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిపోతోంది. మనం వేగంగా తిరగడం మానకపోతే వెనకపడిపోతాం. మనం అందుకోసం ఉన్నతంగా కృషి చెయ్యాలి. అణుశక్తిని శాంతి కృషికి అనుసంధించాలి.

పామింగు మంత్రి శ్రీ పంచా, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ టి. టి. కృష్ణమాచారియార్, శ్రీ విశ్వబంధు కొనుంగో ఈ ప్రభృతులు గూడా ఈ సభలో మాట్లాడారు.

సభలు - సమావేశాలు

పరిశ్రమ-వాణిజ్యమంత్రి శ్రీ అభివృద్ధిసంఘ సమావేశం యీ నెల 26 వ తేదీన నగరిలో జరుగుతుంది.

రాయలసీమ యువజన మహాసభలు జాన్ మొదటివారంలో సంధ్యాలలో జరుపనిశ్చయమైనదనీ, పుత్సాహవంతులైన యువతీయువకులు విరాళాలను ప్రోగుచేసి ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ ఆర్. వి. కేశవరెడ్డి, కన్వీనరు శ్రీ జి. రామిరెడ్డిగార్ల పేరు సంధ్యాలకు పంపాలని శ్రీ యం. వెంకటయ్య, శ్రీ ఆర్. కేశవరెడ్డిగార్లు విజ్ఞప్తిచేస్తున్నారు.

దక్షిణాఫ్రికాలో నల్లవారి వోటింగు హక్కు

బ్రిటన్ ఒత్తిడిచేసిందని ప్రధాని ప్రసంగం

కేప్‌టౌన్, మే 23 : తెల్లవారుకాని వారికి వోటింగు హక్కు ఇచ్చే హామీలను రాజ్యాంగంలో చేర్చవలసిందిగా దక్షిణాఫ్రికాను బ్రిటన్ ఒత్తిడి చేసిందని దక్షిణాఫ్రికా ప్రధాని స్ట్రైడం ఇవ్వాళ అన్నారు.

దక్షిణాఫ్రికా పార్లమెంటు ఎగువ సభను ప్రభుత్వ పక్షులతో నింపివేసేందుకు పుట్టించిన సెనేట్ బిల్లును పనుల్లోనూ స్ట్రైడం ఇట్లా అన్నారు: దక్షిణాఫ్రికా వలసలు కాలుగూ 1909 లో సమాఖ్య ఏర్పరచటానికి సమావేశమైనప్పుడు ఈ హామీలను అంగీకరించేటట్లు బ్రిటన్ ఒత్తిడి చేసింది. ఈ హామీలను రద్దు చేయటం ప్రజాభిమతం. కనుక అదే చేసేందుకు ఈ బిల్లు అవసరం.

ఆయన ఈ మాటలన్నప్పుడు ప్రతిపక్షపక్షంవారు, ప్రభుత్వం పోటర్లలో అల్పసంఖ్యాకులకే ప్రాతినిధ్యం వహిస్తోందని కేకలు వేశారు.

మంత్రుల కార్యక్రమం

కర్నూలు, మే 24 : ఫైనాన్సు మంత్రి శ్రీ వెంకట్రావుగారు జూన్ 2-వ తేదీరాత్రి ఇక్కడినుంచి విజయవాడ వస్తారు. 3-వ తేదీ జగ్గయ్యపేట వెళ్లి అక్కడ ఇసుకుదొరికే అవకాశాలను పరిశీలించి పొద్దుగూకేలం విజయవాడకు తిరిగివస్తారు. 4, 5 తేదీలు విజయవాడలో గడుపుతారు. 6-వ తేదీ ఉదయం కాకినాడవెళ్లి అక్కడనుంచి పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు. 7-వ తేదీ ఉదయం అమలాపురం వస్తారు. అక్కడ లిగ్నైట్ దొరికే అవకాశాలను గురించి పరిశీలనలు జరుపుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం బృందంతో మంత్రి వెంకట్రావుగారు సమావేశం అయి జరిపి తిరిగి జరుగుతున్న ప్రాంతాన్ని చూస్తారు. 9 వ తేదీ నిడిపూడి మీదుగా ఏలూరు. అ పాయంకాలం పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగం. 10 వ తేదీన బందరులో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగం. 11 వ తేదీ బందరునుంచి చీరాల వెళ్ళి అక్కడి సూలమిల్లు సెలబోర్డు విషయమై సమావేశాలు జరుపుతారు. 12 వ తేదీ ఉదయం చీరాలనుంచి గుంటూరు అక్కడజరిగే పార్లమెంటు సభ్యులు శాసనసభ్యుల సమావేశంలో ప్రసంగించి అదేరోజు రాత్రి గుంటూరు నుంచి బయలుదేరి 13 వ తేదీ ఉదయం ఇక్కడికి తిరిగి వస్తారు.

మద్రాసులో రంజాన్

మద్రాసు, మే 24 : మద్రాసు నగరంలో రంజాను పండుగ యీ దినం ప్రశాంతంగా జరిగింది.

తిరువల్లిక్కేణి పెద్దపీడు లో సుమారు 15 వేల మంది ముస్లిములు యీ వాళ ఉదయం ఈద్ ప్రార్థనలో పాల్గొన్నారు.

ఆంధ్రమహాసభలో శ్రీ వెంకటరావు ప్రసంగం

మద్రాసు, మే 24 : ఆంధ్రరాష్ట్ర ప్లానింగ్ పరిశీలన మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారికి స్వాగతమివ్వడానికి 25 వ తేదీ సాయం 5-30 గం. పాటి శ్రీరాములు మన 5 యామజూన్ వాన్ చెన్నపురి ఆంధ్రమహాజనసభా భవనంలో జరుగుతుంది.

కార్మిక ప్రతినిధుల సభపేర కమ్యూనిస్టు నాటకం

పెకింగ్‌లో జరిగిన తతంగంపై వివరణ

బొంబాయి, మే 23 : పెకింగులో ఈ మధ్య జరిగిన ఆసియా ఆఫ్రికా ట్రేడ్ యూనియన్‌ల మహాసభకు కొందరు కమ్యూనిస్టులు తమ ఆధిపత్యం ఎందుకు నిరాకరించింది, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు నేడు వివరించారు.

దేశంలో పంచవర్ష ప్రణాళికను పురస్కరించుకొన్న కృషి సమ్మేళనంగా జరుగుతున్నప్పుడు ఇట్లా విదేశాలకు పోవడం ఉచితం కాదని, అదీకాక ఏదన్నా ప్రతినిధివర్గాన్ని ఎక్కడికన్నా పంపినే ఆ ప్రతినిధివర్గం తన స్వంతి ఖర్చులమీద పోవడమేగాని, ఆగస్టు దేశం ఖర్చులమీద ప్రయాణం పొగిండడం అంటూ లేదని, ఇన్ ఇట్లు ఖర్చులకు డబ్బును కూర్చుకోవడం ఇక్కడి అంతా కార్మికులు స్వచ్ఛందంగా యిచ్చే చందాలవల్ల నేగాని, బలవంతంగా వసూళ్లు చేసే అలవాట్లు లేవు గనుక, ఇటువంటి తిరుగుళ్ళపుగూడా చందాలంటూ వసూలుచేస్తే కార్మికులకు నష్టంగా వుంటుందని, ఈ జాతీయ ట్రేడ్ యూనియన్ కార్యవర్గం ప్రతినిధివర్గాన్ని పంపడం మానుకుంది,

పెకింగు సభను గూర్చి అనుమానాలు

అదీగాక ఈ పెకింగు సభను గూర్చి దాని కెళ్లివచ్చిన ప్రతినిధులు అనేకమంది అనేకమైన ఆరోపణలు చేస్తున్నారు. ఈ సభను ఫలానావిధంగా జరిపి కమ్యూనిస్టులకు అనుకూలంగా వుంటే ట్రేడ్ యూనియన్ వర్గాన్ని స్థాపించడానికి ఏర్పాట్లు చెయ్యాలని ఖచ్చితంగా అలోచనచేసి జరిపినట్లు కన్పిస్తున్నది. ఈ సభకు పోయివచ్చిన మరికొంతమంది భారతీయులైన ప్రతినిధులు నేడు ఇక్కడ ఉద్ఘాటించారు ఈ సభకు అదిలో ఎజండాలో ఏమీ లేదు. కాని చివరికి కమ్యూనిస్టులకు అనుకూలంగా వుంటే ఒక వ్యవస్థను స్థాపించాలన్న అలోచనలతో ఇది ముగింపుకు వచ్చింది. మే 1వ తేదీ వేడుకలన్ని పురస్కరించుకొని జరిగిన ఈ సభ ఆఖరికి ఇట్లు కమ్యూనిస్టు నాటకంగా తయారై పూర్తయింది అని వీరు అంటున్నారు.

రష్యా భజన

శ్రీ హారంగ్ అనే ఆయన ఈ పెకింగు సభకు మరి 8 మంది ప్రతినిధులతో సహా బొంబాయి నుంచి వెళ్ళారు. ఈయన తిరుగు అక్కడ అన్ని మర్యాదలు జరిగాయిగాని, ప్రజలతో కలసిమెలసి తిరగడం మాత్రమే పడలేదన్నారు. చైనా అధికారులు పడనీయలేదన్నారు. చైనాలో రష్యా అన్నదే అన్నారు. రష్యా పాల్గొంటిన ఘనకార్యాలన్నీ అలా ఇంకేవి గుడ్డిది కివుంది. ఈ సభకు ఎంత ఇబ్బందులు [illegible] ప్రతి ఒక్కడు ఏ పని ప్రారంభించాలన్నా ముందు దేవుణ్ణి ప్రార్థించినట్లుగా రష్యాను ప్రార్థించి మరీ పని మొదలు పెడుతాడు అన్నారు.

చైనాలో రైలు పనార్గాలు

శ్రీ ఆర్. కె. పెహుజా (హిందుస్థాన్ సభ) మాట్లాడుతూ చైనా పారిశ్రామికంగా కొంత బాగుపడినా, అక్కడి కార్మికుల స్థితిగతులు మహా అధ్వాన్నంగా వున్నాయని చెప్పారు. చైనాలో ప్రతి పనుకుమీదా పన్నులు వేస్తున్నారు. పరిశ్రమలు నడిపించే వాళ్లకు ఆ పరిశ్రమలనుగూర్చిన పరిజ్ఞానం తక్కువ. పెకింగు, షాంఘైలాంటి పోట్ల పరిశ్రమలు బాగా వున్నాయి. కాని రైలుమార్గాలు పరిగ్గాలేవు. 16000 మైళ్ళ రైలుదారివుంటే, అందులో 10 శాతంమంది ఉద్యోగం చేస్తున్నారు. ఇక మూడండి చిద్విలాసం అన్నారు.

చైనాలో నిరుద్యోగం

చైనాలో నిరుద్యోగం సమస్య మహా భీకరంగావున్నట్లు శ్రీ జగ్జీత్ అయ్యరా పల్లడిచేశారు. ఒక్క కాంటన్‌లో లక్షలకు లక్షలు జనం రిక్షాలు లాగి బ్రతుకు తెరువు చూసుకుంటున్నారు. ఆసియా ఆఫ్రికా ట్రేడ్ యూనియన్‌ల సమావేశం అని, కమ్యూనిస్టులు తమ మనూలు జాటకాలనే అడినందుకు తీయన వివరాలు వ్యక్తంచేశారు.

చైనాలో కార్మికుల దురవస్థలు

ఈ ముగ్గురుగూడా చైనాలో కార్మికుల స్థితిగతుల్ని తాముచూచి తెలుసుకున్న విషయాలనుగూర్చి కూడా చెప్పారు. చైనాలో కార్మికులస్థితి భారతదేశంలో కార్మికుల స్థితికన్నా అధ్వాన్నంగా వున్నదన్నారు. ఇండియానుంచి వెళ్లిన ప్రతినిధివర్గాలకు చెందిన ఈ నల్గురు, మరి ఇంకొకరుగురితో సహా, పెకింగు సభలో తమ్ము ఒద్దిల్లో పెట్టడానికి ప్రయత్నం జరిగిన కారణానికి అనుమతి నూటకంగా తిరిగివచ్చేశారు.

విసాపత్రాలు: కొన్నిదేశాల పద్ధతులు

గర్హ్యంగా ఉన్నవని భారతప్రతినిధి విమర్శ

టోక్యో, మే 23 : దేశాంతరం వెళ్లేవారికి కొన్నికొన్ని కాలం విసాపత్రాలు (ప్రవేశానుమతి పత్రాలు) జారీచేసే విషయంలో అనుసరిస్తున్న పద్ధతులు గర్హ్యంగా ఉంటున్నవనీ తిరిగి అవాంతరాలకు ఉద్యోగం చెప్పడం అవసరమనీ అంతరాతీయ వాణిజ్య సమావేశపు భారతప్రతినిధివర్గ నాయకుడుగా వచ్చిన లాల్ తేమల్ హోత్రా నేడు విమర్శించారు.

రాయబారులు పాటించవలసిన లాంఛనాదికాలు, విసాపత్రాలు మొదలైనవి జారీచేయటంలో ఆయా ప్రభుత్వాలు సాగించే తతంగం కాస్త్యమై వంతవరకు తగ్గించివేసే విషయమై వాణిజ్యసుండలికి చెందిన ఒక సంఘం వారు ఇర్చురిపిన సందర్శంలో శ్రీ హోత్రా పైవిధంగా చెప్పారు.

తమ వాదానికి కారణంగా అమెరికా అనుసరించే ఒక పద్ధతిని ఉదహరిస్తూ అమెరికా వెళ్ళేవారికి పాసుపత్రం యిచ్చేముందు ఆ అవాసి నేలిముద్రలు—వేలిముద్రలు తీసుకోవడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

"మా దేశంలో ఈ ఆచారం లేదు. కొలాలు చేసేవారిచ్చిన వేలిముద్రలు అవసరమైనంతవరకు మరల మరల హోత్రా అన్నారు.

ఈ వ్యవహారాలలో కమ్యూనిస్టులు పడుతున్న ప్రజలే ప్రపంచ వాణిజ్యమండలికి చెందిన జోయుసంఘాలకు యీ సంగతులు తెలియచెప్పాలనీ ఆ పైన ఆ సంఘాలు ప్రపంచ మండలికి తెలియ చెయ్యాలనీ మరల హోత్రా సూచించారు.

లంబ్డీ అగ్నిప్రమాదం: మృతుల సంఖ్య 46

కాకినాడ, మే 23 : లంబ్డి అగ్నిప్రమాదానికి గురియయి మరణించిన వారి సంఖ్య 46 కి పెరిగింది. 83 మంది క్షతగాత్రులయినారు ప్రమాదంలో నేడని పోయారు. 6 గురు ఆస్పత్రిలో మరణించారు. 8 మంది జాడ తెలియకపోయినందున ప్రమాదం మంటలలో అహుతి అయిపోయి వుంటారని అనుకొంటున్నారు.

పరీక్షా ఫలితాలు: పత్రికల హక్కు

అలహాబాదు హైకోర్టులో 'రిట్'

అలహాబాద్, మే 23 : ఉత్తర ప్రదేశ్ ఎడ్యుకేషన్‌బోర్డు నిర్వహించే స్కూల్ ఫైనల్, ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలను తమకు తెలుపవలసిందిగా బోర్డు అధికారులకు ఆదేశించవలసిందిగా కోరుతూ అలహాబాద్ ఇంగ్లీషు దినపత్రిక అమృతబజార్ నేడు అలహాబాదు హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలుచేసింది. తమకు అభిలాషలను ప్రకటించేహక్కు ఒక్క పత్రికకు మాత్రమే లభ్యమవుతుందనీ, ఎన్నో సంవత్సరాలనుంచీ దాటిని ప్రచురిస్తూ వున్న తమకుకూడా దాటిని ప్రచురించే హక్కు భారత రాజ్యాంగంలోని 226 వ సూత్రంద్వారా ఉన్నదనీ అప్రతిహత దరఖాస్తులో విన్నవించింది.

గతేడ్రబరిలో బోర్డువారు తాము నిర్వహించే పరీక్షలకింద ఫలితాలు ప్రకటించవలసిందిగా అని తమకు ప్రాయగా తాము దానికి సమ్మతిస్తూ తెలియపరచామనీ, బోర్డువారు తమ నిర్ణయం తరవాత తెలియజేస్తామని వ్రాశారనీ దరఖాస్తుదారులు తెలియజేశారు. దరిమిలా ఫలితాలను ప్రకటించ నిచ్చేది లేదని తెలియపరిచినట్లు దరఖాస్తు దారులు తెలియజేశారు.

"రాజనబద్ధంగా ఏర్పాటయిన సంస్థ కనుక ఎడ్యుకేషన్‌బోర్డు తన పరీక్షా ఫలితాలను తెలుపుటను ప్రకటించే హక్కును అన్ని పత్రికలకూ సమానంగానే ఇవ్వవలసి ఉన్నది. అంతేకాని పత్రికలపట్ల విచక్షణ చూపించటం కానీ, ఏదో ఒక పత్రికపట్ల పక్షపాతం చూపించటం కానీ పనికిరాదు. రిజల్ట్స్ కమిటీ ఒకవారి ఫలితాలను ఆమోదించటమన్నది జరిగిన తరవాత, అభిలాషలు ప్రజలకు తెలుపుతారు. వాటినిబట్టి బోర్డుకు ఎటువంటి అధికారమూ ఉండదు. దీనికి వ్యతిరేకించి, ఫలితాల ప్రకటనాధికారాన్ని ఇవ్వకపోవటం మాకు స్వేచ్ఛగా వ్యాపారం పొగిండటానికి రాజ్యాంగంలో ఇవ్వబడ్డ హక్కును అపహరించటమే అవుతుంది. కాబట్టి బోర్డు నిర్ణయాన్ని రద్దు చేయించి, ఫలితాలను మా అందుబాటులో ఉంచాలని కోర్టువారు ఉత్తరువు చేయాలి" అని దరఖాస్తు దారులు వాదించారు.

విచారణ జూన్ మొదటి వారానికి నిర్ణయించబడింది.

సన్ననూలు వడుకు పోటీలు

బొంబాయి, మే 23 : సన్ననూలు వడుకు పోటీలు చేటితో ముగిసినవి. పందొమ్మిదివేల చిలుకు స్త్రీ, పురుషులు పాల్గొన్న ఈ పోటీలల్లో రేలింగేమ టంటే పూర్వకాలంలో ప్రసిద్ధిపొందిన డిక్కా ముజీన్ సుదులవంటి వాటిని [illegible] చెయ్యవచ్చునని పాల్గొనుండి స్త్రీలు పహా బలపెడుతుండి కొంత వంటకు అంతకు మించి సన్ననీ సూలువడుకు పోటీలో పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో 6 గురికి గాయాలు

కాలమూర్, మే 23: పూరీ పూరా ఖర్గపూర్-వాల్తేరు పాసెంజరుబండ్లు తూర్పు రైల్వేలోని పోర్టిపాడ స్టేషన్ వద్ద ఢీకొన్నాయి. 6 గురు గాయపడ్డారు. వీరిని కాలమూర్ ఆస్పత్రిలో చేర్చారు.

డాక్టర్ సుశీలానయ్యర్

న్యూఢిల్లీ, మే 24 : ఢిల్లీ శాసనసభ స్పీకరు డాక్టర్ సుశీలానయ్యర్ సు పెప్సూ, పంజాబు, అజ్మీర్, హిమాచలప్రదేశ్, రాజస్థాన్‌లలో మూడో ఉత్తర ప్రాంతానికి కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమ వ్యవస్థాపకురాలిగా నియమించారు.

కర్నూలులో ప్రభుత్వోద్యోగులకు మరో 250 గృహాలు

జూన్ నెలనాటికి నిర్మాణం పూర్తికాగలదని

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, మే 24 : కర్నూలులో ప్రభుత్వోద్యోగుల నివాసానికి మరో 250 ఇండ్ల నిర్మాణం జూన్ నెల నాటికి పూర్తి కాగలదని తెలుస్తున్నది.

కిందటి జూన్‌లో 500 ఇండ్లు నిర్మించారు. ఆ తరువాత మరో 250 ఇండ్లు నిర్మించి ఉద్యోగులకు ఇచ్చారు. ప్రస్తుతం మొత్తం 1500 దేశాలలో ప్రభుత్వోద్యోగు లంతటా నివసిస్తున్నారు. ఇప్పుడు దేశాలలో పుంటున్న ఉద్యోగుల నిమిత్తం మరో పదవేలో మరో 500 ఇండ్లు నిర్మించే ప్రతిపాదన ఒకటి ఉన్నది. ప్రభుత్వశాఖల సహాయ కార్యదర్శులు, జిల్లా అధికారుల నిమిత్తం 'ఇ' రకం మరి ఇండ్లను నిర్మించారు. వీటి లో ఒక్కొక్కదాని నిర్మాణానికి సుమారు రూ. 80 వేలవుతుంది. మంత్రులు, కార్యదర్శులు మొదలైనవారికి ఇండ్లు నిర్మించేవరకూ ప్రభుత్వం ప్రస్తుతానికి నిలిపివేసింది.

లోగడ నిర్మించబడిన ఇండ్లలో కొన్ని కేటాయింపులు జరిగినవి. ఈ కేటాయింపులు [illegible] ప్రభుత్వానికి [illegible] కల్పినవి. కంట్రాక్టర్ల పేరెంట్లు అడ్డుపడి ఇల్లు కూచి మరమ్మతులు చేయించుకున్నారు.

విమానాశ్రయం: రాజధాని

కర్నూలు విమానాశ్రయంలో విమాన ప్రయాణం నెలకొల్పే ఉద్దేశంతో సుమారు 200 ఎకరాల స్థలంలో పరిశీలన జరుగుతున్నదట. కార్యక్రమ [illegible] నిర్మాణం సంబంధంలో నిర్ణయం [illegible] జరక్క పోవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధితో అన్నారు.

రేడియో కేంద్రం

కర్నూలులో రేడియో కేంద్రం నెలకొల్పే విషయంపై సంబంధించి పని పిలైనంత త్వరగా జరిపిస్తామని కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ప్రభుత్వ ప్లానింగు మంత్రికి హామీ ఇచ్చారు.

మద్రాసు కార్పొరేషన్

తేదీ (ఎల్కన్) నిర్మాణం

నోటీసు

కార్మిక నియోజకవర్గములు

(1) మద్రాసు కార్పొరేషనులోని కార్మిక నియోజకవర్గముల జాబితాల ప్రతులు తెలియగలందులకు ఇందు ప్రకటించబడినవి. ఇవి సవరణలు అన్నిటినీ ప్రజలు తెలిసికొనుటకుగాను రిప్పన్ బిల్డింగ్సు మద్రాసు, పి. టి. యందును, ప్రతి కార్మిక నియోజకవర్గమునకు, ఎదురుగా తెల్పబడిన రెండు చోట్లలోను 1955 మే 25-వ తేదినుండి 15 దినములు ఇవి ప్రదర్శనకరచి యుంచబడును. జాబితా ప్రతులు 1955 మే నెల 25-వ తేదినుండి రిప్పన్ బిల్డింగ్సులో అమ్మకమునకు లభించును.

(2) ఈ జాబితాలో తమ పేరు చేర్చబడవలసి యుండి, చేర్చబడనియు లేక పరైన స్థానమున గాని, పరైన విభాగము గాని, పరైన నియోజకవర్గములో గాని చేర్చబడలేదనియు తెలియు చేయదగిన తమ పేరు చేర్చబడనిదనియు లేక తమ ఎంట్రీ సరిచేయవలసినదనియు కమిషనరుగారికి తెలియజేయవచ్చును.

(3) ఈ జాబితాలలో తమ పేరున్నదా లేదను గాని, తమ పేరు గాని ఈ పట్టిలో ఉన్నదు లేదనిపేరు గాని ఈ పట్టిలో చేర్చబడుటకు అక్షేపణ చేయదగినదా కమిషనరుగారికి తమ అక్షేపణ తెలపవచ్చును.

(4) పేరు చేర్చబడుటకు తెలియజేయు నిర్ణీత ఫారములో తెలపవలెను ఈ ఫారము కాపీలు మద్రాసు కార్పొరేషను రెవిన్యూ అధికారులగారికి ప్రతి ఉచితముగా పొందవచ్చును.

(5) తెలియజేయు గాని, అక్షేపణలు గాని ఈ నోటీసు ప్రకటన తేదీనుండి ఒక నెల లోపున కమిషనరుగారికి చేరునట్లు అధికారి చేతిలో అందజేయవచ్చును, లేక పోస్టు ద్వారా పంపవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు,
మద్రాసు, 16-5-1955.

వి. యస్. సుబ్బరాయన్
కమిషనరు

వరుస నెం.	కార్మిక నియోజకవర్గము పేరు.	ప్రకటించేచోటు (ప్రదేశము)
1.	రైల్వే ట్రేడ్ యూనియన్ కార్మిక నియోజకవర్గము. తీరా	కార్పొరేషన్ వారి పాఠశాల 63, జనరల్ పోస్టు, పెరంబూరు.
2.	సెక్రటేరియట్ వర్కర్ల ట్రేడ్ యూనియన్ కార్మిక నియోజకవర్గము. తీరా	కార్పొరేషన్ కమర్షియల్ ఆఫీసు 22-23, పెరన్ మిల్స్ రోడ్, పెరంబూరు.
3.	జాతీయ కార్మిక నియోజకవర్గము. (ఉత్తరం) 1 నుండి 18 నియోజకవర్గములు తీరా	కార్పొరేషన్ వారి పాఠశాల 36, పర్సు రోడ్డు.
4.	జాతీయ కార్మిక నియోజకవర్గము. (దక్షిణం) 17 నుండి 50 నియోజకవర్గములు. తీరా	కార్పొరేషన్ వారి పాఠశాల, 4, స్ట్రాబోర్సు రోడ్డు.
		కార్పొరేషన్ వారి పాఠశాల, 18, జనరల్ పోస్టు రోడ్డు, పెరంబూరు.
		కార్పొరేషన్ ముస్లిం వారి పాఠశాల, అంగప్ప నాయకన్ వీధి
		కార్పొరేషన్ ముస్లిం వారి పాఠశాల, 120, స్ట్రాబోర్సు రోడ్డు
		కార్పొరేషన్ వారి పాఠశాల 8, కాయార్ పాపాయవీధి, తిరువళ్ళిక్కేణి.

కోరిక నెరవేరింది



Edited, Printed & Published by S. Sambha Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.